గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఆర్ సుభాష్ రెడ్డి

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ .ఎ. శంకర్ నారాయణ

ఎఫ్ సి ఏ నంబర్లు 232 మరియు 225/2015 మరియు ఎఫ్ సి ఏ (యస్ ఆర్ ) నంబర్ 33933/2015 ఎఫ్ సి ఏ యం పి నంబర్ 490/2015 (ఎఫ్ సి ఏ నంబరు 232/2015) ఎఫ్ సి ఏ యం పి నంబరు. 491 మరియు 497/2015(ఎఫ్ సి ఏ నంబరు 225/2015) మరియు ఎఫ్ సి ఏ యం పి(యస్ ఆర్ ) నంబరు. 33935/2015 (ఎఫ్ సి ఏ (యస్ ఆర్ ) నంబర్ 33933/2015

ఉమ్మడి తీర్పు:–

(గౌరవ న్యాయమూర్తి శ్రీ ఆర్.సుభాష్ రెడ్డి ద్వారా వెలువరించబడినది)

కుటుంబ న్యాయస్థానం – ఐదో అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి విశాఖపట్టణం 20.08.2014 న ఐ.ఏ.నంబరు. 563/2014 లోను మరియు 15.06.2015 న ఐ.ఏ. నంబరు 416/2015 లోను వెలువరించిన ఉత్తరువులను సవాలు చూస్తూ పిటిషనర్ – భర్త ఎఫ్ సి ఏ నంబరు. 232 ఇంకా 225/2015 (ఎఫ్ సి ఓ.పి. (జి.ఓ.పి) నంబరు. 264/2013) దాఖలు చేశాడు.

2. గార్డియన్స్ అండ్ వార్డ్స్ చట్టం 1890 లోని సెక్షన్ 12 ప్రకారం,ఓ.పి. ని పరిష్కరించేలోగా తన మైనర్ కుమారుడైన మాస్టర్ ప్రతాప్ తేజ యశస్వి బాగోగులు తను చూసుకుంటానని, ఆ బాలుడిని తనకు అప్పగించాల్సిందిగా ప్రతివాది – భార్యని ఆదేశిస్తు తాత్కాలిక ఇంజంక్షన్ ఉత్తర్వులు ఇవ్వాలని అభ్యర్ధిస్తూ పిటిషనర్ – భర్త ఐ. ఏ. నంబర్ 563/2014 దాఖలు చేయగా దిగువ కోర్టు దాన్ని కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

3. ఆర్డర్ –IX రూల్ –9 ప్రకారం దాఖలైన ఐ.ఏ. నంబర్ 416/2015 ను 25.02.2015 న కుటుంబ న్యాయస్థానం ఎఫ్ సి ఓ.పి. (జి.ఓ.పి)ని అప్పీలుదారు విచారణకు గైర్హాజరు కావడం మూలాన కొట్టివేస్తూ వెలువరించిన ఉత్తర్వులను రద్దు చేయాల్సిందిగా అభ్యర్దిస్తూ సివిల్ ప్రొసీజరు కోడు 1908

(వ్యవహారస్మృతి ) లోని ఆర్డర్ –IX రూల్ -9 కింద ఐ.ఏ. నంబర్ 416/2015 దాఖలైంది. కుటుంబ న్యాయస్థానం యెపుడు ఆదేశిస్తే అపుడు అప్పీలుదారు న్యాయస్థానం ముందు హాజరు కావాల్సిందిగాను కానీ పక్షంలో ఎఫ్ సి.ఓ.పి కోర్టు వేయబడినట్లుగా భావించవలసి వస్తుందన్న షరతుల మీద సదరు ఐ.ఏ. ను అనుమతించడమైనది. తనను కుటుంబ న్యాయస్థానం ముందు,ఆదేశించినపుడు హాజరు కావాలన్న ఆదేశాలను సవాలు చేస్తూ అప్పీలుదారు ఎఫ్ సి ఏ నంబర్ 225/2015 దాఖలు చేశాడు.

4. అప్పీలుదారు– భార్య హిందూ వివాహ చట్టం 1955 లోని సెక్షన్ 9 ప్రకారం దాంపత్య హక్కుల పూర్వ స్థితీకరణం కోరుతూ దాఖలు చేసిన ఓ.పి.నంబరు. 133/2011 లో 16.08.2012 న విజయవాడ కుటుంబ న్యాయస్థానం న్యాయాధికారి వెలువరించిన ఏకపక్ష ఉత్తర్వులను రద్దు చేయాల్సిందిగా కోరుతూ దాఖలైన పిటిషన్ను అప్పీలుదారు విచారణకు హాజరు కాకపోవడముతో కొట్టివేస్తూ 16-09-2015 న వెలువరించిన డాకెట్ ఆర్డర్ (కోర్టు లో ఉన్న విశ్య సూచీ) ను సవాలు చేస్తూ పిటిషనర్ –భర్త ఎఫ్ఎసిఎ (ఎస్ఆర్) నెం. 33933/2015 (ఐఎ నెం. 504/ 2013, ఐఎ (ఎస్ఆర్) నెం. 3604/ 2013, ఓ.పి.నెం.133/2011) ను దాఖలు చేశాడు.

ఈ విషయాల నేపథ్యములో వాళ్ళ మధ్య 14-09-2015 న కుదిరిన ఒప్పంద పత్రాన్ని అందులోని నిబంధనలు షరతుల ప్రకారము నమోదు చేయాల్సిందిగా కోరుతూ, ఆ ఒప్పంద పత్రం జతచేస్తూ అప్పీలుదారు ఆర్డర్ XXIII రూల్ 3 సిపిసి క్రింద ఎఫ్సిఏ .ఎంపి.నెం.490/2015,(ఎఫ్ సిఏ.నెం.232/2015), ఎఫ్సిఏ .ఎం.పి.నెం.491 మరియు 497/2015, ఎఫ్సిఏ నెం.225/2015, మరియు ఎఫ్సిఏ ఎంపి.(ఎస్ఆర్)నెం.33935/2015, ఎఫ్సిఏ (ఎస్ఆర్) నెం.33933/2015 దరఖాస్తులను దాఖలు చేశాడు.

**6.** ఎఫ్సిఏ ఎంపి.నెం.497/2015 (ఎఫ్సిఏ .నెం.225/2015) లోని ఒప్పంద పత్రములోని వివరాల ప్రకారము అప్పీలుదారు మరియు ప్రతివాది ఇరువురు పరస్పర సమ్మతితో తమ వివాహాన్ని సముచిత పిటిషన్ ఓ.పి.నెం.166/2015 (పాత నంబరు ఓ.పి.నెం.262/2013) దాఖలు చేయడం ద్వారా రద్దు పరచాల్సిందిగా కోరుతున్నారు. ఆ పిటిషన్ కుటుంబ న్యాయస్థానములో పెండింగ్ లో ఉన్నది. అప్పీలుదారు తమ మైనర్ కొడుకు సంక్షేమ రీత్యా మైనారిటీ వచ్చేవరకు ప్రతివాదితో ఉండాలని అంగీకరించాడు మరియు ఆమె క్లెయిముల నిమిత్తము రూ. 20,00,000/- (రూపాయి ఇరవై లక్షలు మాత్రమే) ఆమెకు చెల్లించడానికి అంగీకరించాడు.

7. ఈ బహిరంగ కోర్టులో ఇరువర్గాలు విచారణకు హాజరై మరియు వారి సంబంధిత న్యాయవాదుల

ద్వారా గుర్తించ బడి , పైన పేర్కొన్న ఒప్పంద పత్రములోని నిబంధనలు షరతుల ప్రకారము అన్ని విషయాలనుపరిష్కరించాలని అభ్యర్థించారు.

8..అప్పీలుదారు తరపున విద్యావంతుడైన న్యాయవాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విజయవాడ బ్రాంచ్ జారీ చేసిన డిమాండ్ డ్రాఫ్ట్ నెం. 008549 తేదీ. 21-09-2015 న రూ. 20,00,000/- ( ఇరవై లక్షలు రూపాయలు మాత్రమే), కోర్టులో ప్రతివాదికి అందచేయగా ఆమె దానిని స్వీకరించినది.

9... ఒప్పంద పత్రములోని నిబంధనలు షరతుల ప్రకారము మరియు పార్టీలు చేసిన అభ్యర్థన మేరకు, ఎఫ్ సిఎ ఎంపి నెం. 497/2015 ( ఎఫ్ సిఎ నెం. 225 / 2015) అనుమతించబడమైనది మరియు తత్ఫలితంగా, దాఖలైన అన్నీ అప్పీళ్ళు (ఎస్ఆర్) తో సహా సంబంధిత పార్టీల మధ్య కుదిరిన ఒప్పంద పత్రములోని నిబంధనలు షరతుల ప్రకారము పరిష్కరిస్తూ తీర్పు చెప్పడమైనది.
దిగువ కోర్టులో ఒప్పంద పత్రములోని నిబంధనలు షరతుల అనుమతులు పొందడానికి పార్టీలు తగిన స్వేచ్ఛ కలిగి ఉన్నారని ఇందుమూలముగా స్పష్టపరుస్తున్నాము.

ఇంరుపక్షాల మధ్య కుదిరిన ఒప్పంద పత్రము డిక్రీకి అనుబంధముగా జత చేయాలి.

ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులు లేవు..

10. పై విషయాలను దృష్టిలో ఉంచుకుని, అప్పీలుదారు తరపున విద్యావంతుడైన న్యాయవాది ఎఫ్సిఏ .ఎం.పి.నెం.490/2015 (ఎఫ్సిఏ .నెం.232/2015), ఎఫ్సిఏ .ఎంపి.నెం.491/2015 (ఎఫ్సిఏ .నెం.225/2015) మరియు ఎఫ్సిఏఎంపి (ఎస్ఆర్) నెం.33935/2015 (ఎఫ్సిఏ (ఎస్ ఆర్)నెం.33933/2015 ను ఉపసంహరణకు అనుమతించవలసిందిగా అభ్యర్ధించారు.

11. ఈ అప్పిళ్లలో వివిధ పిటిషన్లు ఏమైనా పెండింగ్ లో ఉంటే, వాటిని ముగించడమైనది.

ఆర్ సుభాష్‌రెడ్డి, న్యాయమూర్తి

ఎ.శంకర నారాయణ, న్యాయమూర్తి

29 సెప్టెంబర్,2015